శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## జామాయిల్‌తోటలో ఎగిసిపడిన అగ్ని కీలలు



**వింజమూరు, ఏప్రిల్17ప్రభాతవార్త:** మండలంలోని చాకలికొండ పంచాయతీ పరిధిలోని చెరువు సమీపంలో జామాయిల్‌తోటల్లో సోమవారం ఉదయం అగ్నికీలలు ఎగిసిపడ్డాయి. తోటలకు మంటలు అంటుకున్న విషయం తెలిసి గ్రామస్తులు హుటాహుటిన పొలాల వద్దకు వెళ్ళారు. మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ వీలు కాకపోవడంతో అగ్నిమాపకకేంద్రానికి సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఫైర్ అధికారి జయరామయ్య తన సిబ్బందితో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈసందర్భంగా జయరామయ్య మాట్లాడుతూ చాకలికొండ పంచాయతీలోని సోమల రమేష్ కు చెందిన 5ఎకరాలు , మరిపూడి మల్లిఖార్జునలకు సంబంధించిన 5ఎకరాలు, మబ్బు బుజ్జయ్యకు చెందిన 5ఎకరాలు , లింగాల శేఖరయ్యకు చెందిన 5 ఎకరాల జామాయిల్ తోటలు మొదటి భాగంలో ఎండిన ఆకులు కాలిపోవడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందన్నారు. దాదాపు రెండున్నర లక్షల రూపాయల మేర ఆస్థినష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సిబ్బంది గౌస్‌బాషా, వెంకారెడ్డి, రాజేష్ , మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన మేయర్



**నెల్లూరు కార్పొరేషన్, ఏప్రిల్17, ప్రభాతవార్త** నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 2వ డివిజన్ 12/1అల్లీపురం సచివాలయాన్ని నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసి క్షుణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పలు సమస్యలను మేయర్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సూచనల మేరకు స్థానిక 12వ డివిజన్ 12/1అల్లీపురం సచివాలయంను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. సచివాలయ పరిధిలోని ప్రజలకు పెన్షన్లు, అమ్మవడి, రేషన్‌కార్డులు, టిడ్కో ఇళ్ళుతదితర ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా, పథకాలు అందే క్రమంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అనిమేయర్ ఆరాతీశారు. ప్రజలకు ఎటువంటి సమస్యలున్నా వెంటనే వాటిని పరిష్కరించాలని సచివాలయ సిబ్బందికి మేయర్ ఆదేశాలు జారీచేశారు. సమస్య ఏదైనా ఫోన్ ద్వారా కాని, నగరపాలక సంస్థ కార్యాలయంలో నేరుగా వచ్చితనను సంప్రదించి నాకు ఫిర్యాదు చేయవచ్చు అని మేయర్ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రమేష్, షఫీ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## చెరువులో గల్లంతయిన బాలుడు మృత్యువాత



**ముత్తుకూరు, ఏప్రిల్17, ప్రభాతవార్త** ముత్తకూరులోని పెద్ద చెరువులో ఆదివారం గల్లంతైన యువకుడు మృత్యువాత పడ్డారు. సోమవారం ఉదయం యువకుడు మృతదేహం చెరువులో తేలియాడుతూ కనలిపించింది. ముత్తుకూరు ఇంటిరమ్మ కాలనీని చెందిన చరణ్ అనే యువకుడు ఆదివారం స్నేహితులతో కలిసి చెరువులో ఈతకు వెళ్లాడు. కొద్ది సేపు సరదా గడిపిన తర్వాత చరణ్ కనిపించలేదు. దీంతో ఇద్దరు స్నేహితులు భయపడి అక్కడి నుండి వెళ్లిపోయారు. ఆదివారం రాత్రి ఎంత సేపు అయినా చరణ్ ఇంటికి రాకపోవడంతో అతని తల్లిదండ్రులు స్నేహితులను ప్రశ్నించగా చెరువులో ఈతకు వెళ్లామని తర్వాత చరణ్ కనిపించలేదని చెప్పారు. దీంతో తల్లిదండ్రులు ముత్తుకూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం ఉదయం చరణ్ మృతదేహం చెరువులో తేలియాడుతూ కనిపించింది. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి చరణ్‌దిగా నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం జిజిహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం



**ముత్తుకూరు, ఏప్రిల్17, ప్రభాతవార్త** ఆదాని ఫౌండేషన్ మరియు ఆపోలో ఫౌండేషన్ సంయుక్తంగా ముత్తకూరు మండలం నారికేల్లపల్లి గ్రామంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ గాయత్రి, డాక్టర్ సుహర్షన్ ఆధ్వర్యంలో 60మందికి ఈ వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో మహిళలకు క్యాన్సర్ కారక పరీక్షలు చేసి నమూనాలను సేకరించడమైనది. అలాగే ఆరోగ్య పరిరక్షణ కోసం పలు సూచనలు సలహాలు గ్రామస్తులకు అందించారు. నారికేల్లపల్లి గ్రామపంచాయతీ పరధిలోని అన్ని గ్రామాల్లో వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలని సర్పంచ్ కృష్ణవేణి ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆదాని ఫౌండేషన్ ప్రతినిధులు రవీంద్ర, అరుణ్‌తదితరులు పాల్గొన్నారు.

## 17వ డివిజన్‌లో ఎంపీ ఆదాల పర్యటన



**నెల్లూరు సిటీ, ఏప్రిల్17, ప్రభాతవార్త** నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్‌రెడ్డి 17వ డివిజన్ గుండ్లపాలెంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఇంటింటికి వెళ్లి పేరుపేరునా ప్రజలను పలకరించి స్వయంగా స్టిక్కర్లు అంటించారు. ప్రజలందరూ వైసీపీపాలన పట్ల సంతృప్తిగా ఉన్నారని ఎంపీ ప్రభాకర్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతమైందని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన ఇంటిని ఎంపీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీచైర్మన్ రంగారెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ పేనేటి సుధాకర్, వైసీపీ నేతలు ధారా వంశీ, సుధాకర్, జడ్పిటిసి మల్లు సుధాకర్‌రెడ్డి, స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాసులు, దేవిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, సుధీర్‌కుమార్‌రెడ్డి, పాలకీర్తి రవి తదితరులు పాల్గొన్నారు.

## 23నుంచి గురుకుల ప్రవేశపరిక్షలు

**చేజర్ల, ఏప్రిల్17ప్రభాతవార్త:** ఆదూరుపల్లిలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రవేశాల కోసం ఈనెల 23న నిర్వహించనున్న ప్రవేశపరిక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులంతా హాజరు కావాలని ప్రిన్స్‌పాల్ భీమవరపు శైలజాకుమారి పేర్కొన్నారు. 4వ తరగతిపూర్తయిన వారు 5వ తరగతిలోకి, 10వ తరగతి పూర్తయినవారు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరేందుకు ఈ ప్రవేశపరిక్షను నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు . ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాల్‌టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. 5వ తరగతి ప్రవేశపరిక్షకు ఉదయం 10నుండి 12గంటల వరకు, ఇంటర్మీడియట్ పరిక్ష వ్రాసేవారు మధ్యాహ్నం 2నుండి 4.30గంటల వరకు జరుగుతుందన్నారు. అభ్యర్థులు వారికి కేటాయించిన సమయం కన్నా ఒక గంట ముందుగా పరిక్షా కేంద్రానికి చేరుకోవాలని ఆమె సూచించారు.

## అభివృద్ధి పనుల్లో చరిత్ర సృష్టించిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి



**మనుబోలు, ఏప్రిల్17, ప్రభాతవార్తః** భారతదేశ చరిత్రలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేయడంలో ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించాడని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ ఫుడ్‌ప్రాసెసింగ్ మంత్రి వర్యులు కాకాణి గోవర్ధనరెడ్డి కితాబునిచ్చాడు. మండలంలోని చురుకుముడి పంచాయతీలోని ముద్దుమూడి గ్రామంలో సోమవారం ఆగ్రామ వై.సి.పినాయకుడు మాజీ సర్పంచ్ ఎస్.కె చాన్‌భాష ఆద్వర్యంలో గడప, గడపకు ప్రభుత్వ కార్యక్రమానికి విచ్చేసి మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో శంకుస్తాపనలకే పరిమితమయ్యాయని శంకుస్తాపన పరిదులుదాటి పనిచేస్తున్నట్లు తెలిపారు. కనీస మౌళిక వసతులే లక్ష్యంగ తమ ప్రభుత్వ పనిచేస్తుందన్నారు. గత ఏడాదినుంచి గడప, గడపకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి కుటుంబానికి పెన్షన్, చేయూత, అమ్మవడి చేదోడు, జగనన్ననేస్తం, రైతుబరోస, వంటి పదకాలను రాజకీయ ప్రమేయం లేకుండ అమలుచేస్తున్నామని మంత్రి తెలిపాడు. గతంలో జన్మభూమి కమిటీల సిఫారసు రాజకీయ ప్రమేయం వుండేదని అలాకాకుండ ఇపుడు పారదర్శకంగ లబ్దిదారుల ఖాతాలో జమచేస్తున్నట్టు తెలిపారు. అన్నీ కార్యక్రమాలను పారదర్శంగ అమలు చేస్తున్నామని వివరించాడు. వార్డు మెంబర్‌నుండి సర్పంచ్, ఎం.ఎల్.ఎ, ఎం.పి.లు, మంత్రులు ప్రజల్లోకి వెళ్ళి వారి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. గ్రామంలోకి మంత్రి రాగానే చాంద్‌బాష, ఎం.పి.టి.సి గుండాల శిరీష, కోఆప్షన్ సభ్యులు ఎస్.కె నాగూరు శాలువాలు కప్పి బొకే ఇచ్చి ఆహ్వానించారు. మంత్రికి పూలుచల్లి మహిళలు స్వాగతం పలికారు. దర్గాలో ప్రార్ధనలుచేసి కార్యక్రమాన్ని మంత్రి ప్రారంబించారు. ముందుగ అభివృద్ధి పనులకు సంబందించిని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఎస్.ఎస్.ఆర్ ఫౌండేషన్ పేరుతో అక్కంపేట మాజీ సర్పంచ్ నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి 5లక్షలతో ఏర్పాటుచేసిన రాజన్న జలధార వాటర్ ప్లాంటు ను మంత్రి కాకాణి ప్రారంబించారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్ దాచూరు రమణమ్మ రవీంద్ర దంపతులు మంత్రికి పూలమాలలు శాలువావేసి సత్కరించారు. అనంతరం చెరుకుముడి గ్రామంలో రాత్రి 9గంటలవరకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో చెరుకుమూడి వై.సి.పి నాయకుడు మరుపూరు మోహన్‌నాయుడు, కూరపాటి మోహన్, కూరపాటి కరిముల్లా, బొడ్డు మస్తాన్, మండల తహసిల్‌దార్ లక్ష్మీనారాయణ, ఎం.పి.పి గుండాల వజ్రమ్మ, నెట్‌క్యాప్ డైరెక్టర్ దాసరి భాస్కర్‌గౌడ్, ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖరరెడ్డి, కాగితాలపూడి సర్పంచ్ చెముడుగుంట ఏడుకొండలు, సొసైటి అధ్యక్షుడు మారంరెడ్డి ప్రదీప్‌కుమార్‌రెడ్డి, మన్నెమాల సుధీర్‌రెడ్డి, ఎం.పి.టి.సి గుమ్మడి వెంకటసుబ్బయ్య, గుమ్మా రవి, శేషగిరి, కొండూరు రామచంద్రారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, వనంవులేటి రవి, చందులూరి శ్రీనివాసులు, ఉపాదిహామి ఎ.పి.ఎం రాజమ్మ, పంచాయతీరాజ్ డి.యి సూర్యచంద్రశేఖర్, ఆర్.డబ్లు.ఎస్ ఎ.ఇ కార్తీక్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఎ.ఇ రవికుమార్ రెడ్డి, సి.ఐ సంగమేశ్వరరావు, ఎస్.ఐ ముత్యాలరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలు నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు



**నెల్లూరు అర్బన్, ఏప్రిల్17, ప్రభాతవార్త** నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో సోమవారం జిల్లా కలెక్టర్ హరినారాయణ్, జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతితో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి అందే అర్జీలు పునరావృత్తం కాకుండా సంతృప్తికర స్థాయిలో నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న స్పందన కార్యక్రమంలో ఏ ఒక్కరూ నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శించకుండా జవాబుదారి తనంతో పరిష్కరించాలని, ఏ ఒక్క ధరఖాస్తు బియాండ్ ఎస్ఎల్‌ఏ లోని వెళ్లకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొన్ని ప్రభుత్వ శాఖల్లో పరిష్కరించిన అర్జీలు మరలా వస్తున్నాయని అలాంటి అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత అర్జీదారులను పిలిపించి పరిష్కారం చేయగలిగినవి చేయాలన్నారు. ఇరిగేషన్, వ్యవసాయశాఖ మరియు దాని అనుబంధ శాఖల అధికారులు, పరిశ్రమలు తదితర శాఖల అధికారులు ప్రతిసోమవారం వారి కార్యాలయంలోనే ఆయా శాఖలకు సంబంధించిన అర్జీలను ప్రజల వద్ద నుండి స్వీకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరినారాయణ్, సంబంధిత అధికారులను ఆదేశించారు.

**క్యాన్సర్ ఆస్పత్రిలో నిర్మిస్తున్న నూతనభవన నిర్మాణానికి సాయం....** నెల్లూరు నగరంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా నడపబడుచున్న క్యాన్సర్ ఆస్పత్రిలో నిర్మిత్తున్న నూతన భవన నిర్మాణానికి తమవంతు సాయంగా నగరవాసులు మునగా వరలక్ష్మీ రూ. 10లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ హరినారాయణ్‌కు స్పందన కార్యక్రమంలో అందజేసారు. చెక్కులను అందచేసిన దాతలతో కలిసి క్యాన్సర్ ఆసుపత్రి ఎంసీ సభ్యులు రంగయ్యానాయుడు, డా. నాగేశ్వరరావు, డా. లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు. నుడా విసిటి. బాపిరెడ్డి, జడ్పీ సీఈవో చిరంజీవి, డిఆర్‌డిఏ మెప్మా, గృహనిర్మాణసంస్థ పీడీలు సాంబశివరెడ్డి, రవీంద్ర, వెంకటదాసు, సమగ్ర శిక్ష ఏపీసీ ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

## నాడునేడు రెండో విడత పనుల పురోగతిపై సమీక్షా సమావేశం



**నెల్లూరు అర్బన్, ఏప్రిల 17, ప్రభాతవార్త** కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో సోమవారం నాడునేడు రెండో విడత పనుల పురోగతిపై ఎంపీడీవోలు, ఎంఈఓలు, ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రెండు నెలలపాటు చపట్టనున్న పనులకు సంబంధించిన ప్రణాళికను రూపొందించుకొని ఆ ప్రకారం అన్ని పాఠశాలల్లో నాడునేడు పనులు చేపట్టాలన్నారు. ఆయా గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతివారం ఎంపీడీవోలు, ఎంఈఓలు పనుల పురోగతిని సమీక్షించాలన్నారు. ఎంపీడీవోలు, మున్సిపల్ కమీషనర్లు, పూర్తి బాధ్యత వహించి పనులు పర్యవేక్షించాలన్నారు. ప్రతిరోజూ పనిజరుగుతున్న పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. అలాగే ఇప్పటివరకు మొదలుకాని మరమ్మత్తుల పనులు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. పనులకు సంబంధించి ఇన్వాయిస్ లను సకాలంలో అప్లోడ్ చేయాలన్నారు. నాడునేడు పథకానికి నిధులు పుష్కలంగాఉన్నాయని , ఇప్పటివరకు 84కోట్లరూపాయల ఖర్చు చేశామని, ఇంకా 48కోట్ల రూపాయలు నిధులు విడుదలై ఉన్నాయని చెప్పారు. అనంతరం మండలాల వారీగా ఎంపిక చేసిన నాడు నేడు పాఠశాలల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో పురోగతి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, డిఈవో గంగాభవాని, సమగ్ర శిక్ష ఏపీసీ ఏసీపి ఉషారాణి, ఎంపీడీవోలు, ఎంఈవోలు, ఇంజనీరింట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులకు వెంటనే పరిష్కారం చూపండి



**నెల్లూరు కార్పొరేషన్, ఏప్రిల్17, ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు వేగవంతంగా పరిష్కారాలు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. కార్యాలయం లోని కౌన్సిల్ సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో కమిషనర్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. డయల్ యువర్ కమీషనర్ కార్యక్రమంలో భాగంగా ఫోన్‌కాల్స్ ద్వారా 14ఫిర్యాదు లను అందుకున్నారు. అనంతరం స్పందన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించారు. అందుకున్న సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను కమిషనర్ తెలిపారు. నగర వ్యాప్తంగా డ్రైను కాలువల్లో పూడికతీత, సిల్ట్ తొలగింపు తదితర పారిశుధ్య నిర్వహణ పనులను ప్రణాళికా బద్ధంగా పూర్తి చేయాలని సూచించారు. అన్ని డివిజనుల్లో జనావాసాల మధ్య సంచరిస్తున్న పందులు, ప్రమాదకరంగా మారిన వీధి కుక్కల నియంత్రణకు తగి చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులను కమీషనర్ ఆదేశించారు. వీధి దీపాలు అవసరమైన అన్ని ప్రాంతాల్లో వెంటనే సౌకర్యం కల్పించాలని, చెడిపోయిన దీపాల స్థానంలో నూతన దీపాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్పందన వేదికలో అందుకున్న అన్ని సమస్యలకు పారదర్శకమైన పరిష్కారాన్ని, సూచించిన గడువులోపు అందించేందుకు అన్ని విభాగాల అధికారులు కృషి చేయాలని కమీషనర్ కోరారు.

## జిల్లా స్థాయి చెడుగుడు విజేత కోవూరు జట్టు





**కోవూరు, ఏప్రిల్ 17ప్రభాతవార్త :** కోవూరులోని చర్చి రోడ్డు ప్రాంతంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న టి. పుల్లయ్య మెమోరియల్ ఆహ్వానిత జిల్లా స్థాయి చెడుగుడు పోటీలు సోమవారం తెల్లవారుజామున ముగిశాయి. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి కోవూరుకు చెందిన తువ్వర పుల్లయ్య మెమోరియల్ జట్టు కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి టి. లవకుమార్ మాట్లాడుతూ గెలుపు , ఓటమిలను ప్రతి క్రీడాకారుడు సమానంగా తీసుకోవాలన్నారు. దీంతో పాటు ప్రతి క్రీడాకారునికి క్రీడాస్ఫూర్తి తప్పనిసరి అన్నారు. ఇటువంటి పోటీలు నిర్వహించడం వలన అనేకమంది క్రీడాకారులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఏపీఎస్‌ఆర్టీసీ రిటైర్డ్ ఏఎస్సై పి. జయప్రకాష్ మాట్లాడుతూ ఈ రెండు రోజుల పాటు ఈ పోటీలను సక్రమంగా నిర్వహించిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. అనంతరం గెలుపొందిన జట్లకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రెవరెండ్ రాజేష్, రిటైర్డ్ హెల్త్ ఆఫీసర్ టి. స్వర్ణమ్మ, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ టి. రవితేజ, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పి. జాన్సన్, రాజ్‌కుమార్, నిర్వాహకులు అమర్‌రాజా, టి. జ్యోతి ఎల్. విజయ్‌కుమార్, సింహాద్రి, శ్రీనివాసులు ఉన్నారు.

**విజేతలు వీరే..** ప్రథమ బహుమతి కోవూరు జట్టు కైవసం చేసుకోగా .. ద్వితీయ బహుమతి సోమరాజుపల్లి జట్టు, తృతీయ బహుమతి ముదివరినత జట్టు, నాల్గవ బహుమతి యల్లాయపాలెం జట్టు, ఐదవ బహుమతి బి. సునీల్ మెమోరియల్ జట్టు కైవసం చేసుకున్నాయి. ఉత్తమ బెస్ట్ డిఫెన్స్‌గా ముదివర్తికి చెందిన నితీష్ కుమార్, బెస్ట్ అఫెన్స్‌గా సోమరాజుపల్లి జట్టుకు చెందిన మునిచంద్ర, బెస్ట్ ఆల్‌రౌండర్‌గా కోవూరుకు చెందిన కె. రవిలు ఎంపికయ్యారు. వీరికి మెమెంటోలను కె. సాహితీ విజయ్‌లు అందజేశారు.

## చెరువుకట్ట గిరిజన కాలనీలో మంచినీటి బోర్లు ఏర్పాటు చేయాలి



**కావలి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** కావలి పట్టణం 36వ వార్డు చెరువుకట్ట గిరిజన కాలనీలో రెండు మంచినీటి చేతి బోర్లు ఏర్పాటు చేయాలని గిరిజన కాలనీ ప్రజలు కోరారు. సోమవారం కావలి ఆర్డీవో శీనానాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐయం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, స్థానిక నాయకులు యం.వెంకటేశ్వర్లు, నంబూరి రమణయ్య, పి.భవాని, రాపూరి జ్యోతి, ఎస్.కె.బాబు, గిరిజన నేతలు పాల్గొని మాట్లాడారు. చెరువుకట్ట గిరిజన కాలనీలో 30 సంవత్సరాల నుండి గిరిజనులు నివసిస్తున్నారన్నారు. ఇళ్లల్లో పాచిపనులు, బేల్దారి పనులు, చేతివృత్తులు చేసుకొని జీవించే 120 కుటుంబాల పేదోళ్లు నివసిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఈ కాలనీకి కరెంటు వసతి కల్పించిందన్నారు. ఒక బోరు ఏర్పాటు చేశారన్నారు. ఈ బోరులో సక్రమంగా నీరు రావడం లేదన్నారు. వచ్చే కొద్దిపాటి నీరు మట్టితో కలుషితంతో వస్తున్నాయన్నారు. నిత్యం రెక్కాడితే కాని డొక్కాడని వారికి నీటి కోసం సమయమంతా వృథా అవుతుందని వాపోయారు. వెంటనే రెండు బోర్లు ఏర్పాటు చేసి నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని వారు కోరారు.

## బిసిల సమావేశానికి హాజరుకండి



**ఉదయగిరి ఏఫ్రిల్ 17 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని చెంచలబాబుయాదవ్ అతిథి గృహంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలోమాజీ జడ్‌పిటి చైర్మన్ చెంచలబాబుయాదవ్ మాట్లాడారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు సూచనల మేరకు జూన్ 4 పరిధిలో ఉన్న బంగోలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, రాజంపేట పార్లమెంట్ పరిధిలోని 35 నియోజకవర్గాల బిసి నేతలతో ఏప్రిల్ 19 వ తేది బుధవారం ఉదయం 10 గంటలకు నెల్లూరులోని కసూర్తిదేవి గార్డన్స్‌లో బిసి ఐక్యకార్యచరణ సమావేశం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని రాష్ట్ర పార్లమెంట్ నియోజకవర్గ మండలం వార్డు, గ్రామీణ అనుబంధ కమీటిల బిసి సభ్యులందరు తప్పక పాల్గోనాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో బిసి నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## ఉపాధ్యాయురాలు మృతి



**బుచ్చి ఏఫ్రిల్ 17 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెంలోని వడ్డిపాళెం ఆప్ ఇస్కపాళె ప్రాధమికోన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న సిహెచ్ స్వాతి సోమవారం మృతి చెందారు. ఆమె మృతికి మండల విద్యాశాఖాధికారి ఎం దిలీప్‌కుమార్, ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గత 13 సంవత్సరాలుగా ఎందరో విదా ్యర్థులకు విద్యాబోధన చేసి చక్కటి విద్య అందించారని పేర్కున్నారు. ఆమె మృతి ఉపాధాయ లోకాలనికి తీరని లోటు అన్నారు.

## గ్రావెల్ ఫ్యాక్షన్ నడిపిస్తున్న ఎమ్మెల్యే ప్రసన్న



**కొడవలూరు ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న అనుచరులతో కెజిఫ్ కోవూరు గ్రావెల్ ఫ్యాక్షన్ నడిపిస్తున్నారు...అంతేకాక దోపిడీలు, దురాక్రమణలతో దశాబ్దాలు పాలించినా నియోజకవర్గం అభివృద్ధి శూన్యం అని జిల్లా జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వెల్లడించారు. కొడవలూరు మండలంలోని గ్రామదత్తంలో సోమవారం స్థానిక జనసేన కార్యకర్తలతో జనసేనపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ అక్రమంగా గ్రావెల్ తవ్వుతున్న ప్రదేశంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు విలువ కలిగిన గ్రావెల్ అక్రమంగా తరలి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్నటిదాకా కనిగిరి రిజర్వాయర్ వద్ద 30 అడుగుతల మేరకు వంద ఎకరాలు పైబడి అక్రమంగా గ్రావెల్ తవ్వి, ప్రజల గమనించే సరికి ఇప్పుడు వంగల్లు నుంచి దారి మల్లించి దోచుకుంటున్నారు అని అన్నారు. ఆ డబ్బుతో నియోజకవర్గంలో ఓటర్లను కొనుక్కోవాలని ఎమ్మెలే ప్రసన్న సూచిస్తున్నాడు అని వెల్లడించారు. ఎటు చూసినా దోపిడీలు, దురాక్రమణలతో దశాబ్దాలు పాలించినా నియోజకవర్గం అభివృద్ధి శూన్యం అని తెలిపారు. ఎమ్మెల్యే అనుచరుల దౌర్జన్యాలతో కనీసం ప్రశ్నించే వారే లేకుండా దోచుకుంటున్నారు అని అన్నారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారు అని రాబోవు రోజుల్లో మీ పాలనకు అంతం తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బద్దెపూడి సుధీర్, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, సాయి, షారూ, ఇబ్రహీం, మౌనేష్, షాజహాన్, కాసీఫ్, ఋషి, సోహైల్ తదితరు పాల్గోన్నారు.

## సేవకు కుల మతాలతో పనిలేదు



**నెల్లూరు ఏప్రిల్ 17, ప్రభాతవార్త-వైద్యం:** సామాజిక సేవ చేసేందుకు ఊరు, కులాలు, మతాలతో అవసరం లేదని, అవేమీ అడ్డంకులు కావని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్.అబ్దుల్‌అజీజ్ వెల్లడించారు. సోమవారం నగరంలోని హరనాథపురంలో ఉన్న అబ్దుల్ నివాసంలో అజీజ్‌ని నెల్లూరు జిల్లా ముదిరాజ్ సాధికార సమితి జిల్లా సభ్యులుగా నియమితులైన బొప్పూరి.రాజశేఖర్, కటారి.వెంకటరమణకుమార్లు ఆయనను శాలువా కప్పి, గజమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ టీడీపీ బడుగు, బలహీనవర్గాల పార్టీ అని, బీసీల అభ్యున్నతి కోసం 50కిపైగా సాధికార సమితులు వేశామన్నారు. బీసీ సామాజిక వర్గంలో అనేక చేతివృత్తులపై ఆధారపడిన కులాలని, అన్ని కులాల వారినిపైకి తీసుకురావాలన్న ఉద్దేశంతో ఆయా సామాజికవర్గాల నేతలకు వారిని అభ్యున్నతిలోకి తీసుకువచ్చే బాధ్యతను అప్ప చెపుతున్నామన్నారు. అందులో భాగంగానే చిట్టేటి.సురేంద్రబాబును ముదిరాజ్ సాధికార సమితి జిల్లా సభ్యుడుగా నియమించామన్నారు. కష్టపడి పనిచేసే వారికి టీడీపీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డపనేని.రాజానాయుడు, మన్నెం.పెంచలనాయుడు, సాబిర్‌ఖాన్, కంటే.సాయి, అన్నం.దయాకర్‌గౌడ్, అల్లాబక్షు, రవి, మహేష్, అఫ్జల్, జహీర్, మునాఫ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు నిత్యావసర సరుకులు వితరణ

**నెల్లూరు ఏప్రిల్ 17, ప్రభాతవార్త-వైద్యం :** మంగలదిబ్బ టిడ్కో గృహ సముదాయాల సమీపంలో స్థానిక 12వ డివిజనులో ఆదివారం రాత్రి అగ్ని ప్రమాదానికి గురైన మూడు కుటుంబాలకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా శాఖ చైర్మన్ ఆదేశాలతో సోమవారం టార్పాలిన్లు, దుప్పట్లు, వంట సామాగ్రి, ఒక నెలకు పరిపడా నిత్యావసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యుడు దాసరి.రాజేంద్రప్రసాద్, యాలమూరి.రంగారావు, రెడ్‌క్రాస్ వాలంటీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి నేత జనిగర్లను సత్కరించిన కావలి ఎమ్మెల్యే



**కావలి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** విజయవాడ కనకదుర్గమ్మ గుడికి కాలినడకన బయలుదేరిన కావలి వైసిపి నేత, ప్రముఖ రియల్టర్ జనిగర్ల మహేంద్ర యాదవ్‌ను కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ యాత్ర దిగ్విజయంగా జరగాలని ఎమ్మెల్యే కోరారు. ప్రకాశం జిల్లా టంగుటూరు హైవేలో నడిచి వెళ్తున్న మహేంద్రయాదవ్‌ని సోమవారం కలిసి ఆప్యాయతగా ఎమ్మెల్యే మాట్లాడారు. కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులు వుంటాయని ఎమ్మెల్యే దీవించారు. ఎమ్మెల్యే వెంట వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కుందుర్తి శీనయ్య, కుందుర్తి కామయ్య తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు పథకాన్ని ఆంధ్ర రాష్ట్రంలో అమలు చేయాలి



**కావలి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** తెలంగాణా రాష్ట్రంలో అమలు చేస్తున్న దళిత బంధు పథకాన్ని ఆంధ్ర రాష్ట్రంలో కూడా అమలు చేయాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. సోమవారం కావలి ఆర్డీవో శీనానాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జగనన్న ప్రభుత్వం దళిత, గిరిజన సంక్షేమ పథకాలను రద్దు చేసి నవరత్నాలకు మళ్లించడంతో ఆర్థికంగా చితికిపోతున్నారన్నారు. దీంతో అనేక యాప్‌ల ద్వారా ప్రైవేట్ సంస్థల వ్యాపారుల నుండి అధిక వడ్డీలకు డబ్బులు తీసుకొని అప్పుల పాలవుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీలకు కార్పొరేషన్ల ద్వారా రుణ సౌకర్యం వుండేదన్నారు. ఈ పథకాలను సియం జగన్ రద్దు చేశారన్నారు. తెలంగాణా ప్రభుత్వం దళిత బంధు పేరిట బ్యాంకులతో సంబంధం లేకుండా అందజేస్తున్నారన్నారు. నిరుద్యోగులకు చిన్న ఉపాధి పరిశ్రమ లాగా ఉపాధి కల్పిస్తున్నారన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో మాత్రం ఆర్థికంగా చితికిపోతున్నారన్నారు. దళిత బంధు పథకం కింద పది లక్షల రూపాయలు రుణంగా ఇచ్చి తెలంగాణా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో మాత్రం ఇంటింటికి జగనన్న హామీ పత్రం అతికిస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి చదువుకున్న నిరుద్యోగులకు పది లక్షల రూపాయల రుణ సౌకర్యం కల్పించి ఉపాధికి పాటుపడాలన్నారు. హాస్టళ్ల అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్డా వాసు, రాహుల్ రాంబాబు, జరుగుమల్లి విజయరత్నం, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు గురికాకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి



**వింజమూరు, ఏప్రిల్17ప్రభాతవార్త:** ప్రస్తుత తరుణంలో వడగాల్పుల ప్రభావం అధికంగా ఉందని ఈ నేపథ్యంలో వడదెబ్బబారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని వింజమూరు సామాజిక ఆరోగ్యకేంద్రం సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ మదన్‌మోహన్ తెలిపారు. సోమవారం ఆయన స్థానిక వైద్యశాలలో విలేకర్లతో మాట్లాడుతూ వాతావరణ నిపుణులు వడగాల్పుల ప్రభావం అధికంగా ఉందని హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో ఎండలు తీవ్రంగా ఉన్నప్పుడు పలువురు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. కొద్దిపాటి మెళుకువలు పాటిస్తే ఉపశమనం పొందవచ్చన్నారు. వడదెబ్బ తగిలేందుకు ప్రధానంగా శరీరంలో ఎక్కువ వేడి ఉత్పత్తి కావడం , శరీరం ఉష్ణం కోల్పోవడం అన్నారు. వాతావరణపు వేడికి శరీరం ఎక్కువసేపు గురయితే చమటపట్టి సోడియం క్లోరైడ్ తగ్గిపోవడం , శరీరంలో నీటి నిష్పత్తి తగ్గిపోతుందన్నారు. దాంతో వడదెబ్బకు గురవుతారన్నారు. వేసవికాలంలో మంచినీరు ఎక్కువగా తాగాలన్నారు. 65ఏళ్ళపైబడిన వారు, పసిపిల్లలు, పాలిచ్చేతల్లులు, గుండెజబ్బు గలవారు, రక్తపోటు ఉన్నవారు జాగ్రత్తలు పాటించాలన్నారు .

## పియం కిసాన్‌పై వాలంటీర్లకు అవగాహన



**కొండాపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** పియం కిసాన్ పథకానికి నమోదు చేసుకోని వారి చేత చేయించాలని కొండాపురం వ్యవసాయాధికారిణి యం.ప్రసూన తెలిపారు. సోమవారం మండలంలోని సాయిపేట గ్రామ సచివాలయంలో వాలంటీర్లకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కిసాన్ లబ్ధిదారులు ఆధార్ లింక్ చేసుకోవాలన్నారు. పంచాయతీ పరిధిలోని సాయిపేట గ్రామంలో 300 మంది వున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విఎఎలు, పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవ పాల్గొన్నారు.

## కనిగిరి రిజర్వాయర్‌లో అక్రమ మైనింగ్ అరికట్టాలి



**నెల్లూరు అర్బన్, ఏప్రిల్17, ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా నూతన కలెక్టర్ హరినారాయణ్‌కు బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ విజ ్ఞప్తిచేశారు. సోమశిలలో ఆఫ్రాన్ నిర్మాణం కోసం బ్లాస్టింగ్ జరిపి పనులు ప్రారంభించి కాంట్రాక్టర్కు బిల్లులు చెల్లించకపోవడంతో మధ్యలో ఆ పనులు అర్ధాంతరంగా ఆపివేశారు. మరోమారు వరద వస్తే డాం వద్ద కట్టడాల మరింత దెబ్బతినే అవకాశం ఉంది. ఆ పనులు ప్రారంభించాలని రమేష్ విజ్ఞప్తి చేశారు. కనిగిరి రిజర్వాయర్‌కి ఉత్తరభాగానరక్షణ కరకట్టగా ఉన్న రాతి తిప్పలను అక్రమ మైనింగ్ పేరుతో 5కిలో మీటర్ల మేర 20నుండి 40అడుగుల గోతులు తవ్వడంతో బ్రిటిష్ కాలం నాటి నిర్మాణమైన కనిగిరి రిజర్వాయర్ నుండి నీటి ఊటలు బయటకు వచ్చాయి. ఇది కనిగిరి రిజర్వాయర్‌కు ప్రమాద సంకేతం. అక్రమ మైనింగ్ అరికట్టి కనిగిరి రిజర్వాయర్ రక్షించాలని రమేష్‌జిల్లా కలెక్టర్ హరినారాయణ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చిలకా ప్రవీణ్, పొట్లూరు శ్రీనివాసులు, కంచర్ల నారాయణ, వీరరాఘవులు, ముప్పల రాంబాబు, శివారెడ్డి ప్రదీప్‌రెడ్డి, సాయిశ్రీనివాసులు, కొపోలు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 19న జలదంకిలో జగనన్నే మాభవిషత్

**జలదంకి, ఏప్రేల్17, ప్రభాతవార్త:** ఈనెల 19న జలదంకిలో జగనన్నే మాభవిషత్ కార్యక్రమం చేపడుతున్నాట్లు వై.సి.పినేత ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశాడు. స్థానిక పోలేరమ్మ గుడిలో పూజలు అనంతరం కావలి మాజీశాసనసభ్యుడు రాష్ట్ర వై.ఎస్.ఆర్ కాంగ్రేస్‌పార్టీ రాజకీయ సలహాదారుడు వంటేరు వేణుగోపాలరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుందని కావున మండలంలోని అన్ని పంచాయతీల పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని కలిసిన శ్రీనాథ్

**నెల్లూరు ఏప్రిల్ 17, ప్రభాతవార్త-వైద్యం:** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 37వ డివిజను తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు టీఎస్.శ్రీనాథ్ సోమవారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సత్కారంలో ఆయనతోపాటు టీడీపీ నాయకులు సుధాకర్‌చౌదరి, పి.శ్రీనివాసులు, ఎం.శ్రీనాథ్, ఎం.రవి, ఎం.ప్రసాద్, హెన్రీజార్జ్, పి.పయాజ్, సాయిచంద్, ఆర్.వేణు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో వినతిపత్రం



**నెల్లూరు అర్బన్, ఏప్రిల్17, ప్రభాతవార్త:** సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జరుగుతున్న స్పందన కార్యక్రమంలో కలెక్టర్ హరినారాయణ్‌ను ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ జియా ఉల్‌హక్ ఆధ్యక్షతన పలు సంఘాల నాయకులతో స్పందన కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. నెల్లూరు నగరం సంతపేట ఈద్గా భూమి సర్వేనంబర్ 1473లో ఒక ఎకరా 80సెంట్లులో స్థానిక కార్పొరేటర్ అనుచరులు ఈద్గా భూమిని ఆక్రమించుకొని అక్రమకట్టడాలు నిర్మిస్తున్నారు. ఈద్గా భూమి అన్యాక్రాంతం అయిపోతూ ఉంటే వక్ఫ్‌బోర్డు ఇన్స్‌పెక్టర్ చర్యలు తీసుకోవడంలేదు. భూమి అన్యాక్రాంతం కాకుండా కమూ ్యనిటీ హాల్ నిర్మించి ముస్లిం మైనారిటీల సంక్షేమానికి పాటుపడాలని కోరారు. నెల్లూరునగరంలో ఉన్న అబ్బాస్ అలీ ఖాన్ మసీదుకు ఆనుకుని ఉన్న భూమికి మరియు స్మశానానికిపహరీ గోడ నిర్మాణానికి రాష్ట్ర వక్ఫ్‌బోర్డు శాఖ అధికారులు 8లక్షలు మంజూరు చేసి నెలలు గడుస్తున్నా వక్ఫ్‌బోర్డ్ఇన్‌స్పెక్టర్ పనులు ప్రారంభించకుండా అడిగితే సమాధానం ఇవ్వకపోవడం దారుణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మౌలానా అబ్దుల్ అజీజ్, జిల్లా అవాజ్ అధ్యక్షులు రషీద్, ముస్లిం ఫెడరేషన్ రాష్ట్రమీడియా ప్రతినిధి మొహమ్మద్ ఉమర్, ముస్లిం ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద షాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## అందరికి సంక్షేమ పదకాలు



**వరికుంటపాడు, ఏప్రేల్17, ప్రభాతవార్త:** పార్టీల కతీతంగ అర్హులైన ప్రతివక్కరికి సంక్షేమ పదకాలు అందించిన ఘనత వై.కా.పా ప్రభుత్వానిదేనని జట్.పి.టి.సిరావెళ్ళ నాగేంద్ర, మండలపార్టీ అధ్యక్షుడు అంద్రా బాలగురవారెడ్డి, సొసైటి అధ్యక్షుడు కామేపల్లివెంకటరత్నంలు అన్నారు. సోమవారం మానమ్మకంనీవే జగన్ కార్యక్రమాన్ని గణేశ్వరాపురం గ్రామంలో నిర్వహించారు. ఇంటిటా తిరుగుతు కరపత్రాలు పంపిణీచే యడంతోపాటు సంక్షేమ పదకాలు అందుతున్నాయాలేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో నాయకులు బాదం నారాయణరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కాకి అంకయ్య, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా మైదానాల వద్ద మౌలిక వసతులు కల్పించాలి



**నెల్లూరు కార్పొరేషన్, ఏప్రిల్17, ప్రభాతవార్త:** రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు నిర్వహించే ప్రత్యేక నమాజుకు సంబంధించి ఆయా ఈద్గాల వద్ద ప్రత్యేకమైన వసతులు కల్పించాలని జనసేన పార్టీ తరుపున కోరారు. ఈ సందర్భంగా జనసేన పార్టీనగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు నగరపాలక సంస్థ కార్యాలయంలో కమీషనర్‌ను సోమవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ముఖ్యంగా బారాషహీద్ దర్గా ఈద్గా మైదానంలో వేలాది మంది ముస్లిం సోదరులు రంజాన్‌పండుగను పురస్కరించుకొని ప్రత్యేక నమాజు నిర్వహిస్తారని అన్ని ఈద్గా మైదానాలతోపాటు దర్గాఈద్గా మైదానంలో కూడా మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రత్యేకించి ఎండ వేడి ఎక్కువగాఉన్నందున ముందస్తుగా వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శిగాదంశెట్టి వెంకటేష్, నగర నాయకులు శ్రీధర్, మని, సాయి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆద్వర్యంలో వైద్యశిబిరం



**కలువాయి ఏఫ్రిల్ 17 ప్రభాతవార్త:** మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యలయంలో సోమవారం నారాయణ హాస్పటల్ వారి ఆద్వర్యంలోఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి వెంకటగిరి మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ చేతులు మీదుగా ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కురుగొండ్ల మాట్లాడుతు అందరికి ఆరోగ్యం అదే నారాయణ ద్యేయం అనే నినాద ంతో నారాయణ హాస్పటల్ వారు వైద్యసిబ్బంది ఈకార ్యక్రమాన్ని కలువాయిలో ప్రారంభించడం శుభపరిణామమని అన్నారు. పేదలకు కీళ్ళు, ఎముకలు , కంటి వైద్యుల నిపుణుల ఉచిత వైద్య సలహా శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రజలు పాల్గోని వారివారి అనారోగ్య నాకి సంబంధించిన వ్యాధులకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. దీర్ఘ కాలిక అనారోగ్యంతో ఆపరేషన్ల సైతం బాదపడుతున్న వారికి నెల్లూరు నారాయణ వైద్యశాల నందు ఉచితంగా సేవలు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు గోనుగుంట వెంకటేశ్వర్లునాయుడు, వెంకటగిరి నియోజకర్గ కార్యదర్శి గడ్డం కిషోర్‌రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి పేర్ల సోమయ్యయాదవ్, మండల క్లస్టర్-1 ఇన్‌చార్జి జగదలనాయుడు, క్లస్టర్ -2 ఇన్‌చార్జి చల్లా విజయ్‌బాస్కర్‌రెడ్డి, పట్టణ అద్యక్షులు చిల్లకూరు ప్రసాద్, నాయకులు, హరిబాబు, నిరంజన్, ెంచలయ్య కార్యకర్తలు పాల్గోన్నారు.

## దళితులపట్ల దురుసుగా వ్యవహారించిన పుంగనూరు ఎస్ఐని సస్పెండ్ చేయాలి



**బుచ్చి ఏఫ్రిల్ 16 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా పుంగనూరులో దళితులపట్ల దురుసుగా వ్యవహారించిన పుంగనూరు సి.ఐ, ఎస్.ఐ,ను సస్పెండ్ చేయాలని ఆల్‌ఇండియా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అద్యక్షులు గంటా నరసింహులు డిమాండ్ చేశారు. బుచి ్చరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళితులతో కలిసి ఆయన క్యాండిల్స్ పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్లెక్స్‌లు ఎందుకు తొలగించారని ప్రశ్నించినందుకు దళితుడై చేయిచేసుకోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇది ప్రజాస్వామ్య లేక నియంతృత్వమా అని ప్రశ్నించారు. పెదనింద్రకొలను గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ద్వంసం చేసిన వారిపైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పుంగనూరులో పోలీసుల దౌర్జన్యానికి గురైన వారికి అండగా ఉంటామని వారిపట్ల విచక్షణా రహితంగా వ్యవహారించిన వారిపైన చర్య తీసుకోకుంటే పెద్దఎత్తున రాష్ట్ర స్ధాయిలో ఆందోళనకు దిగుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుడి అంకయ్య, ఆర్ .శ్రీనయ్య, కాకి శ్రీనివాసులు, ఎస్‌డి అబ్దుల్లా, కాకి పుల్లయ్య, నాగరాజు, తదితరులు పాల్గోన్నారు.

## అగ్నిభాదితలుకు వితరణ రూ.25వేలు

**వలేటివారిపాలెం ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** మండలంలోని పోకూరుకి చెందిన యానాదికాలనీలో నివాసము ఉంటున్న తలుపుల ఏసురత్నం అనే వ్యక్తి పూరిఇల్లు ప్రమాదవశాత్తు పూర్తిగా కాలిపోయింది. ఈ నేపద్యంలో తెదేపా నేతలు సోమవారం బాధితుని కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆర్థిక భరోసా కల్పించారు. తెదేపా దళితనేత రెబ్బవరపు మాల్యాద్రి రూ.5వేలు, 25కేజీల బియ్యం, తెదేపా రాష్ట్రఅధికార ప్రతినిధి గట్టమనేని హరికృష్ణ రూ.10వేలు, మాజీ జెడ్పీటీసీ గట్టమనేని వీరమ్మ తనయుడు గట్టమనేని సుబ్బారావు రూ.10వేలు చొప్పున బాధితులుకు అందచేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు బద్దిపూడి శిఖామణి, గట్టమనేని లక్ష్మినరసింహం, అత్యాల అనిల్, గౌడపేరు శింగయ్య, కిషోర్, షేక్ హుస్సేన్ బాబు శంకర్ తదితరులు ఉన్నారు.

## కడనూతలలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్




**బిట్రగుంట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతలలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సోమవారం జెఎన్‌టియు అనంతపురం యూనివర్శిటీ ఆదేశాల మేరకు కొండబిట్రగుంట ఎస్సీ ,ఎస్టీ కాలనీలలో స్పెషల్ క్యాంప్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎస్.రెడ్డి తెలిపారు. గత మూడు రోజుల నుండి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ప్లాస్టిక్ సంచుల వాడకంపై అవగాహన కలిగించడం, క్లీన్అండ్‌గ్రీన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు ఎ.కిరణ్‌కుమార్, వై.కిరణ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వేసవి వడగాల్పుల కారణంగా ఎస్ఎ2 పరీక్షల వేళలలో మార్పు

**బిట్రగుంట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త** రాష్ట్రంలో వేసవి వడగాల్పుల ప్రభావం, అధిక ఉష్ణోగ్రత నమోదవుతున్న దృష్ట్యా ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో నిర్వహించే ఎస్ఎ2 పరీక్షల సమయాలలో మార్పులు చేస్తూ సోమవారం విద్యాశాఖ ఉన్నతాధికారుల నుండి పాఠశాలలకు ఉత్తర్వులు అందాయి. అందులో భాగంగా 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు గతంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే పరీక్షలు ఉదయం 8 నుండి 11 గంటల వరకు, 9వ తరగతికి గతంలో ఉదయం 9 గంటల నుండి 12 గంటల 15 నిమిషాల వరకు నిర్వహించే పరీక్షలు ఉదయం 8 నుండి 11.15 గంటల వరకు నిర్వహించాలని ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## నరసింహులురెడ్డి వితరణ ఇతరులకు స్ఫూర్తిదాయకం



**కోవూరు, ఏప్రిల్ 17ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జునస్వామి వారి దేవస్థానంలో రంగులు వేసేందుకు తనవంతుగా రూ. 50 వేలను అందించిన మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎస్. నరసింహులురెడ్డి వితరణ ఇతరులకు స్ఫూర్తిదాయకమని కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి తెలిపారు. కోవూరులోని దేవస్థాన ప్రాంగణంలో సోమవారం ఈ నిధులను ఆలయ చైర్మన్ బి. సురేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఈ పెయింట్లకు గానూ, కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి రూ. లక్ష, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు డి. నిరంజన్‌బాబురెడ్డి రూ. 50 వేలు, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి రూ. 50 వేలు, బైనా మురళి రూ. 50 వేలను అందించడం జరిగిందన్నారు. అతి పురాతనమైన ఈ దేవాలయానికి గత 15 సంవత్సరాలుగా ఎటువంటి పెయింట్లకు నోచుకోకపోవడంతో ఇటీవల దేవాలయానికి వచ్చిన కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి దృష్టికి ఆలయ చైర్మన్ తీసుకువచ్చారు. ఇందుకు ఆయన స్పందించి లక్ష రూపాయలను ప్రకటించారన్నారు. కోవూరు గ్రామ దాతలు కూడా ఆలయ అభివృద్ధికి తమవంతుగా సహకరించాలని పేర్కొన్నారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనల మేరకు తనవంతుగా ఈ నగదును అందజేయడం జరిగిందన్నారు. స్వామి వారి కరుణా కటాక్షాలు గ్రామ ప్రజలపై ఉండాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరువురిని శాలువా, పూలమాలలతో ఆలయ చైర్మన్ సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సుబ్బరామయ్య , ధర్మకర్తల మండలి సభ్యులు పి. మోహన్, నాగరాజు, తదితరులు ఉన్నారు.

## మట్టి మాఫియా నుంచి గ్రామాన్ని కాపాడాలి



**కోవూరు, ఏప్రిల్ 17ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామం పరిధిలోని పెన్నా పరివాహక ప్రాంతాల్లో ఇటీవల కాలంలో అధికార పార్టీకి చెందిన పలువురు నేతలు మట్టి మాఫియాగా మారి రాత్రి వేళల్లో తమ ఇష్టానుసారంగా వందల ట్రాక్టర్లతో మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని గ్రామ దత్తత నాయకుడు తిరుమూరు అశోక్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డిలు పేర్కొన్నారు. ఈ మేరకు కోవూరులోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున గ్రామస్తులు, పార్టీ నాయకులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కూడా ఇదే మాదిరిగా పొర్లుకట్ట ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక, మట్టిని అక్రమంగా తరలించడం వలన ఇటీవల వచ్చిన భారీ వర్షాలకు పొర్లుకట్టలు తెగిపోయి, బుచ్చి, పోతిరెడ్డిపాలెం, పడుగుపాడు, కోవూరు నీటిలో మునిగిపోయాయన్నారు. పగటి పూట కావడంతో ప్రాణనష్టం జరగలేదని, అదే రాత్రి వేళ అయితే ప్రాణనష్టం ఎక్కువగా ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని అక్రమ మట్టి మాఫియా నుంచి పోతిరెడ్డిపాలెం గ్రామాన్ని కాపాడాలని వేడుకున్నారు. ఈ విషయంలో అధికారులు చొరవ చూపాలని లేని పక్షంలో తమ పార్టీ ద్వారా ఈ కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపడతామని పేర్కొన్నారు. అనంతరం కోవూరు సీఐ రామకృష్ణారెడ్డికి కూడా వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, రవీంద్రరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఎస్‌కే బాబు, ఆదిశేషారెడ్డి, నాగరాజు, నాటకరాణి వెంకట్, సూరిశెట్టి శ్రీనివాసులు, రమేష్, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు, ఏప్రిల్ 17ప్రభాతవార్త :** ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా నిర్మాణాలు జరుగుతున్న రక్షిత నీటి పథకం నిర్మాణాల్లో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి అని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసకుమార్ అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో జరుగుతున్న ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే పనుల్లో ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలతో పాటు క్యూరింగ్ కూడా సక్రమంగా చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచనలిచ్చారు. అంతేకాకుండా ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలు పాటించి సకాలంలో నిర్మాణ పనులు పూర్తి కావాలన్నారు. ఈ పరిశీలనలో ఆయన వెంట ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లీలాప్రకాష్, ఏఈ జగదీష్, తదితరులు ఉన్నారు.

## కోదండరామయ్యకు జ్యోతిరావు పూలే ఎక్సలెన్స్ అవార్డు



**కోవూరు, ఏప్రిల్ 17ప్రభాతవార్త :** కోవూరు మండలం నేతాజీనగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో సెకండ్ గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తున్న జి. కోదండరామయ్య మహాత్మా జ్యోతిరావు పూలే ఎక్సలెన్స్ పురస్కారాన్ని అందుకున్నారు. తిరుపతిలోని దుర్గాబాయి దేశముఖ్ మహిళా ప్రాంగణంలో ఎఫ్‌టీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన పూలే జయంతి వేడుకల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ బి. చంద్రకుమార్, తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి. శేఖర్‌ల చేతుల మీదుగా ఆయన ఈఅవార్డు అందుకున్నారు. విద్యా రంగంలో కోదండరామయ్య చేసిన కృషి ,సామాజిక సేవకు గానూ కోదండరామయ్యను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇటీవల కోదండరామయ్య ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కూడా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను సహచర ఉపాధ్యాయులు, మిత్రులు, ప్రత్యేకంగా అభినందించారు.

## స్త్రీపురుషులకు షూటింగ్‌బాల్ జట్ల ఎంపిక



**బుచ్చి ఏప్రిల్ 17 ప్రభాతవార్త** జిల్లా స్త్రీ పురుషుల షూటింగ్ బాల జట్ల ఎంపిక ఈనెల 18 వ తేది మధ్యాహ్నం మూడు గంటలకు స్థానిక బుచ్చిరెడ్డిపాళెం డిఎల్ఎన్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలక్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భీమతాటి వెంకటరమణయ్య తెలి పారు. ఆసక్తి గలిగిన క్రీడాకారులు ఆధార్‌కార్డు, విద్యార్హత సర్టిఫికేటు, మూడు పోటోలతో హాజరుకావాలని ఆయన తెలిపారు. ఈనెల 22,23 తేదిలలో అనంతపురం జిల్లా రోళ్ళ గ్రామంలో జరుగు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో పాల్గొంటారని తెలిపారు. 9490320435,9848 828900 నెంబర్ల ద్వారా పూర్తి సమాచారం తెలుసుకోవచ్చునని వారు తెలిపారు.

## అగ్నిప్రమాద భాదితురాలికి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థికసాయం



**జలదంకి, ఏప్రేల్17, ప్రభాతవార్త:** స్థానిక గట్టుపల్లి రోడ్ కూడలి సమీపంలో ఆదివారం జరిగిన అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధమై కట్టుబట్టలతో వీదినపడ్డ వంటరిమహిళ కుంచాల మానసను సోమవారం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగితెలుసుకున్నారు. వరుసప్రమాదాల వల్ల కుటుంబపోషణ, కుమారుడు చదువు వంటి దీనగాథను బాదితురాని చెప్పగా విని చలించిపోయారు. వంటరి మహిళకు ఎన్ని కష్టాలు, మనోధైర్యం కోల్పోకుండా బిడ్డపోషణ చదువులు క్లిష్టమైనా అధైర్యపడకుండా ముందుకుసాగు తల్లీ అంటు బుజంతట్టారు. 20వేలు నగదు అందజేశాడు. ఇంటి నిర్మాణానికి అవసరమైన సాయం చేయాల్సిందిగా ట్రస్ట్ సభ్యుడు అంబటి ప్రసాద్‌కు భాద్యత అప్పగించాడు. ఆయనవెంట సభ్యులు గంట అశోక్, ముచ్చాల మధుసూదన్‌రెడ్డి, వేలమూరి మహేశ్వరరెడ్డి స్తానికులు తదితరులు వున్నారు.

## కొత్తరకం వంగడాలను తయారు చేయాలి



**కోవూరు, ఏప్రిల్ 17ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లాలో రైతులకు మరింత మేలు చేకూరేలా ఎక్కువ దిగుబడి వచ్చే కొత్తరకం వరి వంగడాలను తయారు చేసేలా శాస్త్రవేత్తలు ముందుకు రావాలని రాష్ట్ర వ్యవసాయ సల హా మండలి సభ్యులు డి. నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. తిరుపతిలో సోమవారం జరిగిన దక్షణ మండల వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా మండలి సమావేశంలో ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి చైర్మన్ తిరుపాల్‌రెడ్డితో పలు విషయాలపై చర్చిం చారు. ప్రస్తుతం వ్యవసాయ రంగంలో వస్తు న్న మార్పులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం మరింత పెంపొందించేలా అధికారులు తగు చొరవ తీసు కోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## రైతు వ్యతిరేక ప్రభుత్వాలను సాగనంపాలి

**కోవూరు, ఏప్రిల్ 17ప్రభాతవార్త :** రైతులను తీవ్రస్థాయిలో ఇబ్బందుల పాలు చేస్తున్న కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని వైసీపీలను సాగనంపే రోజు దగ్గరలో ఉందని రైతు సంఘం నాయకులు ఎస్‌కే బాబు తెలిపారు. కోవూరులోని బంగ్లా సెంటర్, పీఆర్ఆర్ కాలనీ, మైథిలీ సెంటర్ ప్రాంతంలో సోమవారం కరపత్రాలతో ప్రచార భేరి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2020 సంవత్సరంలో 3 నల్ల చట్టాలను తీసుకువచ్చిందని, ఈ చట్టాలకు వ్యతిరేకంగా 13 నెలల పాటు పోరాడి పార్లమెంట్‌లో రద్దు చేయించారన్నారు. అయినప్పటికీ రైతు పండించిన పంటలకు సరైన మద్దతు ధర నేటికీ లేదన్నారు. ఎరువులు, విత్తనాలు, పురుగుమందులకు గతంలో ఇచ్చిన సబ్సిడీలు రోజురోజుకు తగ్గిపోతున్నాయన్నారు. అయితే సాగు ఖర్చులు మాత్రం పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు మోటార్లకు మీటర్లు బిగించే పనిని ఆపివేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులుశేషయ్య, రమణయ్య, యస్థాని, బుజ్జయ్య, పెద్దన్న, హరి, ఖాలేషా, ఖాదర్‌బాషా, తదితరులు ఉన్నారు.

## మట్టినమూన స్వీకరించు విధానంపై శిక్షణ



**సైదాపురం ఏప్రిల్ 17 ప్రభాతవార్త** రైతు పొలంలో మట్టి నమూనా స్వీకరించు క్వాడ్రాంగిల్ పద్ధతిపై వ్యవసాయ సహాయకులకు ఉద్యానవన సహాయకులకు మండల వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విధానంలో వి ఆకారంలో పొలంలో పారతోటి మృతిక యొక్కపై పొరలోని మట్టిని స్వీకరించిక్వా డ్రాంగిల్ పద్దతిని అనుసరించి మట్టి నమూనాను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించి అనంతరం రైతులకు ఎరువు మోతాదును సరఫరా చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## రక్తదాతలు రోగార్దుల పాలిట ఆత్మబంధువులు



**కావలి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త** రక్తదాతలు రోగార్దుల పాలిట ఆత్మబంధువులు అని అద్వి ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెజవాడ ప్రసన్నకుమార్ తెలిపారు. అద్వి ఫౌండేషన్ 3వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రెడ్‌క్రాస్ రక్తనిధిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 50 మంది యువతీ యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రసన్నకుమార్ మాట్లాడారు. కొవిడ్ 19 సందర్భంగా తమ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలకు మంచి గుర్తింపు లభించిందన్నారు. విద్య, వైద్య రంగాలలో తమ సేవల్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ సంస్థ సభ్యులు మల్లికార్జున, విజయ్, జగదీష్, యోగానంద, సాయి, లోకేష్, రెడ్‌క్రాస్ బాధ్యులు డాకారపు రవిప్రకాష్, గంధం ప్రసన్నాంజనేయులు, హనుమకుమార్, లోకేశ్వరరెడ్డి, కూరపాటి కృష్ణారెడ్డి, హరినారపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రానున్నది వైసీపీ పాలనే



**కోవూరు, ఏప్రిల్ 17ప్రభాతవార్త :** కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో సోమవారం కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనల మేరకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి , పార్టీ నాయకుడు ప్రసాద్‌రెడ్డిలు మాట్లాడుతూ ఇప్పటికే ప్రజలు రానున్న ఎన్నికల్లో తిరిగి వైసీపీ ప్రభుత్వాన్నే ఎంపిక చేసుకోవాలని నిర్ణయించుకున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలకు పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రతి ఇంటిలో ఇంటి యాజమాని అనుమతితోనే స్టిక్కర్లు అంటించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దయాకర్‌రెడ్డి, జగన్నాథం , వెంకటేశ్వర్లు, సచివాలయ కన్వీనర్లు ఎస్‌కే నెహ్రుల్లా, కాలేషా, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## కలిచేడులో మానమ్మకం నువ్వే జగనన్న



**సైదాపురం ఏప్రిల్ 17 ప్రభాతవార్త** మండల పరిధిలోని కలిచేడు గ్రామంలో సర్పంచ్ ఎస్ సురేష్‌బాబు ఆద్వర్యంలో మానమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గోన్న ఎంపిపి పలుగోటి పెంచలమ్మ మాట్లాడుతు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించి కుటుంబసభ్యుల అనుమతితో ప్రతి ఇంటికి స్టిక్కర్ అతికించి వారి పోన్‌తో జగనన్నకు మిస్‌కాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## వాటర్‌ప్లాంట్ ప్రారంభం



**వరికుంటపాడు, ఏప్రేల్17, ప్రభాతవార్త:** మాదవరపు నాగేంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆద్వర్యంలో ఏర్పా టుచేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎస్.ఐ విజయ్ శ్రీనివాస్ ప్రారంబించారు. మండల పరిధిలోని కాకొల్లువారిపల్లి ఎస్.సి కాలనీలో మదవరపు నాగేంద్ర మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ మాదవరపు నాగరాజు కుమార్తె పుట్టినరోజు సందర్భంగ మినరల్ వాటర్ ప్లాంట్‌ను తన స్వంత నిధులతో ఏర్పాటుచేయగ ఎస్.ఐ విజయ్‌శ్రీనివాస్ రిబ్బన్ కట్‌చేసి ప్రారంబించారు. ప్రత్యేక పూజలనంతరం వాటర్ ప్లాంట్ స్విచ్‌నొక్కి ప్రారంబించి మహిళలకు నీటిబిందెలను అందించారు. ఈసందర్భంగ ఎస్.ఐ మాట్లాడుతు దాతల సహకారం గొప్పదని ట్రస్ట్ ద్వారా ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్‌ను అందరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ప్రజాసమస్యలు పరిష్కారమయ్యేవిదంగఎన్నో కార్యక్రమాలు చేపడుతున్న ట్రస్ట్ చైర్మన్ మాదవరపు నాగరాజును అభినందించారు. అనంతరం గ్రామస్తులు ఎస్.ఐ విజయ్‌శ్రీనివాస్‌ను శాలువ బొకేలతో ఘనంగ సన్మానించారు. ఈకార్యక్రమంలో సందిరెడ్డి మాలకొండయ్య, ఆరెకొండ వెంకటరత్నం, గురుస్వామి, గొడుగులూరు గోపి, మాలకొండరాయుడు, చంద్రమౌళి కొండల రావు, శ్రీనివా సులు, అగస్టీన్, మధు, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## తప్పిన పెనుప్రమాదం



**వరికుంటపాడు, ఏప్రేల్17, ప్రభాతవార్త:** మండలంలోని మహమ్మదాపురం గ్రామ పంచాయతీలో గొల్లపల్లి గ్రా మంలో సోమవారం ఉదయం అకస్మాత్తుగ విద్యుత్ వైరుతెగి నడిరోడ్‌పై పడడం అక్కడ ఎలాంటి జనసం చారం లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లైంది. గ్రామ రహదారివద్దే విద్యుత్‌స్తంబం శిదిలమైపోయి వుండడం ఆస్తంబంవద్దే విద్యుత్‌వైర్లు తెగిపోయి వుండడం ఒక్కసారిగ గ్రామస్తులు భయాందోళనకు గుర య్యారు. సమాచార మందుకున్న లైన్‌మెన్ బాలకేశవులు వెంటనే స్పం దించి విద్యుత్ సరఫరాను నిలిపి వేయించడంతోపాటు తెగిపోయిన వైర్లను బాగుచేశాడు. గ్రామంలో మొత్తం షుమారు 70స్థంబాల వరకు పురా తనవి కాగా అవన్నీ ఇపుడు శిదిలావస్థకు చేరుకున్నాయని బాగుచేయించమని అదికారులకు ఎన్ని మార్లు విన్నవించుకున్నా ఫలితంలేదంటు గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కావున ఇప్పటికైనా ఉన్నతా దికారులు స్పందించి కొత్త స్థంబాలను ఏర్పాటుచేయాలని వేడుకుంటున్నారు.

## సమాజంలో విద్యే ఉజ్వల భవిష్యత్




**కావలి రూరల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త** సమాజంలో పేదరికంను నిర్మూలించే విద్యే ఉజ్వల భవిష్యత్ అని కావలి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఆర్.బాలకృష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణం పెద్దపవని బస్టాండ్ వద్ద వున్న వడ్డిపాళెం మున్సిపల్ పాఠశాల వార్షికోత్సవం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం సకల వసతులు కల్పించడం అభినందనీయమన్నారు. విద్యాహక్కు చట్టంపై అవగాహన పెంచుకొని తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి విద్యాబుద్ధులు నేర్పించాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.మహేష్, ఉపాధ్యాయులు గంగయ్య, జి.రవి, పాఠశాల కమిటీ చైర్మన్ టి.నాగలక్ష్మి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వస్త్ర వ్యాపారి చక్కా సూరిని పరామర్శించిన మాలేపాటి



**కావలి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త** కావలి బృందావనం హౌసింగ్ కాలనీలో నివసిస్తున్న వస్త్ర వ్యాపారి చక్కా సూరి నివాసానికి సోమవారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు టిడిపి నేతలతో వెళ్లారు. సూరి నివాసంలో జరిగిన భారీ చోరీ సంఘటనపై ముచ్చటించారు. జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. దాదాపు కోటిన్నర రూపాయల విలువ కల్గిన బంగారు నగలు, నగదు దుండగులు అపహరించిన వైనాన్ని మాలేపాటి తెలుసుకున్నారు. పోలీసులు ఈ భారీ చోరీని సవాల్‌గా తీసుకొని దొంగల్ని పట్టుకొని పోయిన సొత్తును రికవరీ చేసి బాధితుడికి అప్పజెప్పాలని ఆయన కోరారు. కావలి నియోజకవర్గ ప్రజలకు పోలీసులు ధైర్యాన్ని ఇవ్వాలన్నారు. మాలేపాటి వెంట కావలి మాజీ మున్సిపల్ చైర్మన్లు గ్రంధి యానాదిశెట్టి, పోతుగంటి అలేఖ్య, టిడిపి నేతలు శ్రీకాంత్, కావలి రూరల్ మండల యువత ప్రధాన కార్యదర్శి పులి రమేష్ యాదవ్ పాల్గొన్నారు.

## బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి



కోవూరు, ఏప్రిల్ 17ప్రభాతవార్త : కోవూరులోని సహకార బ్యాంకు పరిధిలో ఉన్న సొసైటీ సీఈవోలు పెండింగ్ బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించాలని నెల్లూరు సెంట్రల్ బ్యాంక్ సీఈవో డాక్టర్ శంకర్‌బాబు అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార బ్యాంక్ సొసైటీలో సోమవారం ఆయన బ్యాంక్ పరిధిలోని సొసైటీల సీఈవోలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సొసైటీ సీఈవో వారి వారి పరిధిలో ఉన్న పెండింగ్ బకాయిల రైతులతో ప్రత్యేకంగా మాట్లాడి సకాలంలో ఆ బకాయిలు వసూలు అయ్యేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఎస్‌ఏవో రుణాలు రికవరీ తప్పనిసరిగా 95 శాతం ఉండాలన్నారు. రైతుల్లో అవగాహన పెంచి సొసైటీ సేవలను వారు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. వాణిజ్య బ్యాంకుల కంటే సొసైటీ బ్యాంకులో బంగారు ఆభరణాలపై వడ్డీ శాతం తక్కువగా ఉందని సొసైటీ పరిధిలోని రైతులకు అవగాహన పెంచేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పడుగుపాడు సహకార సొసైటీ ముందంజలో ఉండడం పట్ల సీఈవో గోవర్ధన్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎం మధు, బ్యాంక్ మేనేజర్ సుధాకర్, సూపర్‌వైజర్ స్వప్న, తదితరులు ఉన్నారు.

## మరో ఐదు రోజులు వడగాల్పుల వల్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలి



**బిట్రగుంట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త** రాష్ట్రంలో అధిక వేసవి ఉష్ణోగ్రత, వడగాల్పుల ప్రభావం మరో ఐదు రోజుల పాటు అధికంగా వుండే అవకాశం వుందని దీంతో ప్రజలంతా అప్రమత్తంగా వుండాలని మండల ఇన్‌చార్జ్ తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ప్రజలంతా తమ పనుల్ని ఉదయం 11 గంటల లోపల ముగించుకోవాలని మధ్యాహ్నం 3 గంటల తర్వాత బయటకు రావాలని ఆయన సూచించారు. అలాగే 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు పూర్తయిన దృష్ట్యా విద్యార్థులు తమ సరదాల కోసం ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా వుండాలని కోరారు.

## నవరత్నాలతో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు



**బిట్రగుంట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త** నవరత్నాల ద్వారా ప్రజలందరికీ తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బోగోలు మండలం జువ్వలదిన్నె పంచాయతీలోని టెంకాయచెట్లపాళెం గ్రామంలో సోమవారం 104వ రోజు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆనాడు పాదయాత్ర సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు నవరత్నాల ద్వారా అందిస్తున్నారన్నారు. మ్యానిఫెస్టోలో పేర్కొనబడని పథకాలను కూడా అమలు చేస్తూ ప్రజల మన్ననల్ని పొందుతున్నారన్నారు. ఇటీవల గృహ వారధులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్ల ద్వారా జరుగుతున్న పీపుల్స్ సర్వేలో భాగంగా జగనన్నా నీవే మాకు భరోసా కార్యక్రమానికి ప్రజల నుండి స్పందన బాగా లభిస్తుందన్నారు. సంక్షేమ పథకాలు ఇంకా అందకపోతే ప్రతి గడపకు వచ్చే పీపుల్స్ సర్వే బృందానికి తెలియజేస్తే తక్షణమే అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, ఇన్‌చార్జ్ తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు, ఇవోపిఆర్‌డి సి.హెచ్.శ్రీదేవి, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు




**కొడవలూరు ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** బిజెపి, కాంగ్రేస్, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఎన్ని మాట్లాడినా పార్టీలకు అతీతంగా నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసి, భారతదేశంలోనే ఆంధ్రరాష్ట్రం ముందుండే విధంగా ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సంక్షేమ కార్యక్రమాలకు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు అందిస్తున్నారు అని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి వెల్లడించారు. కొడవలూరు మండలంలోని, కొడవలూరు గ్రామ సచివాలయ పరిధిలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అదేశాలు మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పథకాలను అందజేయడమే లక్ష్యంగా కోవూరు నియోజకవర్గంలో చేపట్టిన " గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంను, కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి, స్థానిక మండల నాయకులు, కార్యకర్తతో ,మండల అధికారులతో కలసి ప్రతి ఇంటింటకు వెళ్లి, లబ్ధిదారుల కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాలను, వాటికి సంబంధించిన కరపత్రాలు అందజేయటం జరిగింది. అంతేకాక స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎపిఎం రుక్మిణి ఆద్యర్యంలో పొదుపు గ్రూప్ సభ్యులకు బ్యాంకు లింకేజ్ ద్వారా 7680 మంది స్వయం సహాయక సభ్యులకు 2022- 2023 ఆర్ధిక సంవత్సరమునకు గాను 526కోట్ల 80లక్షల రూపాలయల జుబో చెక్‌ను మరియు 5గ్రూప్‌ల సంబంధించిన 89లక్షల రూపాయలు చెక్‌లను అయన చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు 55 సచివాలయాలు 64,450 గడపలు తిరిగాం అని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ముందు చూపుతో "గడప గడప మన ప్రభుత్వం" కార్యక్రమం ఇచ్చి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు ఎలా అందుతున్నాయో తెలుసుకోమని ఆదేశాలు ఇవ్వటం చాలా గొప్ప విషయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం వలన ఎమ్మెల్యేలకు, నాయకులకు, కార్యకర్తలకు, స్థానిక సంస్థ ప్రజాప్రతినిధులకు మరియు అధికారులకు ఏగ్రామానికి ఎంత మొత్తం వచ్చింది.., ఏ ఇంటికి, ఎంత లబ్ధి పొందారు అనేది విషయం తెలుస్తుందన్నారు. అదేవిధంగా ఈ కొడవలూరు గ్రామానికి మూడున్నర సంవత్సరాల పాలన కాలంలో 9కోట్ల, 32లక్షల, 20వేల, 44రూపాయలు ఇచ్చామని వెల్లడించారు. అవినీతికి ఆస్కారం లేకుండా, పార్టీలకు అతీతంగా నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసి, భారతదేశంలోనే ఆంధ్రరాష్ట్రం ముందుండే విధంగా ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సంక్షేమ కార్యక్రమాలకు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు అందిస్తున్నారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసిఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, ఎంపిపి గాలిజ్యోతి, జెడ్పీటీసీ సరోజనమ్మ, ఎంపిడీఓ సుబ్రహ్మణ్యం, ఎస్సై సుబ్బారావు, ఇఒపిఆర్‌డి నాగరాజు, ఇరిగేషన్ ఎఇ పార్థసారధి, హౌసింగ్ ఎఇ రమేష్ కుమార్, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎఇ. రమేష్, ఎంఇఓ వసంత కుమారి, ఐసిడిసిఎస్ ఎపిఎమ్ రుక్మిణి, వ్యవసాయ అధికారి లక్ష్మీ, య విఆర్ఓ , కార్యదర్శి , గ్రామ సర్పంచ్, మండల వైసిపి నాయకులు, గ్రామ వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి



**ఉలవపాడు,ఏప్రిల్17,ప్రభాతవార్త** దిచక్ర వాహనం అదుపు తప్పి కాలువలో పడిపోవడంతో యువకుడు మృతిచెందిన సంఘటన సోమవారంచోటుచేసుకుంది.మండంలోని పెద్ద పట్టపుపాలెం గ్రామానికి చెందిన వాయిల వెంకటేశ్వర్లు(42) తన ద్విచక్ర వాహనంపై పెదపట్టపుపాలెం నుండి ఉల వపాడు వెళుతున్న క్రమంలో తన ద్విచక్ర వాహనం అదుపు తప్పి పక్కనున్న కల్వర్టును ఢీకొని కాలువలో పడిపోవడంతో స్థానికులు గుర్తించి హుటాహుటిన ఉలవపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అతడు మృతిచెందినట్లు తెలిపారు. మృతుడికి భార్యఇద్దరు పిల్లలుఉన్నట్లు తెలి పారు.ఉలవపాడు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రజల ప్రేమ, ఆప్యాయతల మధ్య గడపగడపకు మన ప్రభుత్వం



**కావలి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త** ప్రజల ప్రేమ, ఆప్యాయతల మధ్య జగనన్న గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం సాగుతోందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం 3వ వార్డులో 104వ రోజు ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లారు. జగనన్న పాలనలో సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి సియం జగన్ స్టిక్కర్లు అంటించారు. ప్రతి ఇంటిలోని వారిని పేరుపేరున ఆప్యాయతగా పలకరించారు. రానున్న ఎన్నికలలో తిరిగి సియంగా జగనన్న గద్దెనెక్కాలన్నారు. కావలి నియోజకవర్గంలో మూడో సారి వైసిపి బావుటాను ఎగురవేస్తామన్నారు. 3వ వార్డు ఇన్‌చార్జ్ మండలి కృష్ణారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సాగింది. వైసిపి నేతలు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా ఎస్పీని కలిసిన మాజీ ఎమ్మెల్యే వంటేరు



**కావలి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త** శ్రీ పొట్టి శ్రీరాము లు నెల్లూరు జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేప ట్టిన డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డిని సోమవారం కావలి మాజీ ఎమ్మెల్యే, వైసిపి రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు వంటేరు వేణుగోపాలరెడ్డి కలిశారు. పూలబొకె అందజేసిఅభినందించారు. జిల్లా ఎస్పీతో వంటేరు ఆప్యాయతగాముచ్చటించారు.ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి మాజీఎమ్మెల్యే వంటేరుతో పలు విషయాలపై మాట్లాడారు.

## శశికుమార్‌పై నిర్భయ కేసు నమోదు చేయాలి

**నెల్లూరు ఏప్రిల్ 17, ప్రభాతవార్త-వైద్యం** కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కళాశాలలో ఇంజనీరింగ్‌లో సీఈసీ రెండవ సంవత్సరం చదుతున్న విద్యార్థిని జ్యోత్స్న మనణానికి కారకుడైన శశికుమార్‌పై నిర్భయ కేసును నమోదు చెయ్యాలని భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షుడు గుత్తా.అశోక్‌కుమార్ డిమాండ్ చేశా డు. సోమవారం హైవే సమీపంలో ఉన్న ప్రియదర్శిని కళాశాల గేటు వద్ద భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షుడు అశోక్‌కుమార్ ఆధ్యర్యంలో జ్యోత్స్న మరణానికి కారకులైన శశికుమార్, ఆ కళాశాల డైరెక్ట ర్లలను తక్షణమే అరెస్టు చేయాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ జ్యోత్స్నని శశికుమార్ ప్రేమ పేరుతో వంచించి మోసం చేశాడని, తాను గర్భవతిని అని చెప్పి తనను వివాహం చేసుకోమని అడిగిన జ్యోత్స్నను ఒక ఆర్ఎంపి వైద్యుడితో పథకం ప్రకారం గర్భస్రావం చేయించి ఆ విద్యా ర్థిని మరణానికి కారకుడైన కామాంధుడు శశికుమార్‌కి ఉరిశిక్ష వేయాలన్నారు. ఆ విద్యార్థిని మరణానికి కారణమవడమే కాకుండా జ్యోత్స్న తల్లిదండ్రులను వైసీపీ నేతలు కారు డ్రైవర్ అయిన శశికుమార్‌ని కాపా డేందుకు వారిని బెదిరిస్తూ కేసును నీరు కార్చేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నిబం ధనలకు వ్యతిరేకంగా కళాశాలలోనే హాస్టల్ నిర్వహించడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. విద్యార్థిని 6నెలల గర్భవతి అయ్యేవరకు కళాశాల యాజమాన్యానికి, హాస్టల్ వార్డెన్‌లు గమనించకపోవడాన్ని పరిశీలిస్తే ఇదికళాశాల యాజమాన్యానికి తెలిసే జరిగిందని ఇట్టే అర్థం చేసుకోవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర మహిళా కమిషన్ తక్షణమే స్పందించి ఇంజనీరింగ్ విద్యార్థిని మరణానికి కారణమైన శశికి కఠినమైన శిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ కళాశాల అనుమతులను వెంటనే రద్దు చేయాలని లేనిపక్షంలో బీజేవైఎం ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని హెచ్చరించారు. అలాగే ఈ ధర్నాలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.మాధవ్, రాష్ట్ర నాయకుడు సుమన్‌ప్రజాపతి, నూనె.హజరత్‌యాదవ్, కే.రాజేశ్వరి, వై.ఫణి రాజు, కుడుముల.గిరికుమార్‌గౌడ్, మల్లి.రవి, సత్యనారాయణ, మునిసురేష్, బాలక్రిష్ణమనాయుడు, వడి యార.సురేష్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చేజర్ల ఎంఇఓగా శ్రీనివాసులు



**చేజర్ల,ఏప్రిల్17ప్రభాతవార్త:** చేజర్ల మండల విద్యాశాఖ అధికారిగా జి.శ్రీనివాసులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన రాపూరు మండల విద్యాశాఖాధికారిగా పనిచేస్తూ ఇన్‌చార్జ్‌పై చేజర్లకు విచ్చేశారు. చేజర్ల మండల విద్యాశాఖాధికారిగా పనిచేస్తున్న పంచాగ్నుల కళాధర్ అనారోగ్యరీత్యా సెలవుపై వెళ్ళడంతో శ్రీనివాసులుకు పూర్తి అదనపు బాధ్య తలు ఇచ్చి చేజర్ల ఎంఇఓగా నియమించారు. ఈమేరకు ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో పాఠశాలలు సక్రమంగా నడిచేలా చూడడంతోపాటు విద్యాపరంగా అన్ని కార్యక్రమాలను సవ్యంగా జరిగేలా చూస్తానన్నారు. జగన్న విద్యాకానుక -4 కు సంబంధించి కిట్లు త్వరలో రానున్నాయని వాటికి సంబంధించి స్టాక్ పాయింట్లను సిద్ధం చేశామన్నారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి జగనన్న విద్యాకానుకకు సంబంధించిన 8వస్తువులను విద్యార్థులకు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన ఎంఇఒను మండలంలోని ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాదాల రవిబాబు, రామిరెడ్డి వెంకటకృష్ణారెడ్డిలు కలిసి శాలువాలతో సత్కరించారు.

## ప్రతి కార్యకర్త రోజుకు గంట పనిచేస్తే టిడిపి గెలుపు తధ్యం




**కావలి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో, అంకితభావంతో రోజుకు ఒక గంట పార్టీ కోసం పనిచేస్తే కావలి నియోజకవర్గంలో టిడిపి బావుటా ఎగురవేయడం తధ్యమని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలి టిడిపి కార్యాలయంలో సోమవారం యూనిట్ ఇన్‌చార్జులు, బూత్ కన్వీనర్లు, వార్డు అధ్యక్షుల సమావేశం జరిగింది. టిడిపి 4వ క్లస్టర్ ఇన్‌చార్జ్ మన్నవ రవిచంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మాలేపాటి తనదైన శైలిలో మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజార్టీతో గెలిచేందుకు సూచనలు, సలహాలు అందజేశారు. ఇన్‌చార్జులు, కన్వీనర్లు, అధ్యక్షులతో చర్చించి వారి నుంచి సలహాలు రాబట్టారు. రానున్న తెలుగుదేశం పార్టీకి పట్టంకట్టి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారన్నారు. అందుచేత ప్రతి టిడిపి కార్యకర్త, నాయకుడు వైసిపి వైఫల్యాలను ప్రజలకు తెలియజే యాలన్నారు. వైసిపి నాయకులు చేస్తున్న అవినీతి, అరాచకాలు, దాడులు, ప్రశ్నిస్తే పోలీస్ కేసులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి టిడిపి కార్యకర్త పార్టీ అభ్యున్నతి కోసం రోజుకు గంట పాటు అంకిత భావంతో పనిచేస్తే విజయం తెలుగుదేశం పార్టీదేనన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, యూనిట్ ఇన్‌చార్జులు శానం హరి, కుందుర్తి కిరణ్‌కుమార్, వెంకటేశ్వర్లనాయుడు, బూత్ కన్వీనర్లు కమ్మిశెట్టి వెంకట రమణయ్య, కోసూరు సురేష్, పులిమి నరసింహారెడ్డి, గూండాబత్తిన నందకుమార్, గోపిశెట్టి సుబ్రమణ్యం, పోలిశెట్టి మాలకొండయ్య, గుర్రాల వెంకటేశ్వర ప్రసాద్, నేలపాటి కొండలరావు, కొండపనాయుడు, సురేష్, చెన్నకేశవులు,రాజశేఖర్‌రావు, మహిళా నేతలు గోల్ల అమరజ్యోతి, కట్టమూరు శ్రీదేవి, వార్డు అధ్యక్షులు మాల్యాద్రి, కరీముల్లా, వెంకట మోహన్‌కృష్ణ,వెంకటేశ్వర్లనాయుడు, వార్డుల ప్రధాన కార్యదర్శులు మరుపూడి గోపి, షేక్ గౌస్‌మొహిద్దీన్,గోసు రవియాదవ్, అంబటి కిషోర్, సుబ్రమణ్యం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేల ఆరోగ్యమే పంటకు రక్షణ



అనంతసాగరం, ఏప్రిల్17ప్రభాతవార్త: మండల కేంద్రమైన అనంతసాగరంలోని మండల వ్యవ సాయ కార్యాలయంలో సోమవారం వ్యవసాయాధికారి కె.శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో భూసార పరిక్షలుచేసే విధానంపై అవగాహనాస దస్సును నిర్వహించారు. ఈసందర్భంగా భూసార పరిక్షలు చేసే విధానంపై శిక్షణా తరగతులను నిర్వ హించారు. ప్రపంచంలో సమస్త సృష్టికి మూలం భూమి. భూమి ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్ర మే సరైన పంటలు పండుతాయని, భూమి ఆరో గ్యాన్ని సంరక్షించుకొని భూమిలో ఉండే పోషకా లను భూసార పరిక్షల ద్వారా తెలుసుకోవడం ద్వారా పంట నాణ్యత, దిగుబడి పెంచుకోవడానికి వీల వుతుందన్నారు. భూసార పరిక్షలు నిర్వహించిన తర్వాత ఎరువులు వాడడం వలన ఖర్చు తగ్గడమే కాక చీడపీడల ఉధృతిని తగ్గించి అధిక దిగుబడిని సాధించవచ్చన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు .

## చిన్నారి ఆరోగ్యం భేష్



**చేజర్ల, ఏప్రిల్17ప్రభాతవార్త:** చేజర్ల మండలం పాడేరులో చిన్నారి ఆరోగ్యం సక్రమంగా ఉందని ఆత్మకూరు డివిజన్ పిఒడిటి డాక్టర్ వెంకటప్రసాద్ పేర్కొన్నారు. పాడేలో ఓ చిన్నారి కి 35రోజులకే వ్యాధినిరోధక టీకాలు వేయడం వలన జ్వరం రావడంతో వారు ఆదుర్దాతో డాక్టర్‌ను సంప్రదించారని వైద్యులు మందులు ఇవ్వడంతో పాప కోలుకుందని తెలిపారు. పెంటావైలెంట్ వ్యాక్సినేషన్‌ను 45రోజులకు వేస్తారని 35రోజులకే చిన్నారికి వేయడం వలన వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య సిబ్బంది విషయాన్ని తెలియజేయడంతో గాబరాతో ప్రవేటు ఆసుపత్రులకు వెళ్ళాల్సి వచ్చిందన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాడేరులో విచారణ చేశారన్నారు. చిన్నారి ఆరోగ్యానికి సంబంధించిన అన్ని పరిక్షలు నిర్వహించామని అన్ని అవయవాలు సక్రమంగా పనిచేస్తూ ఆరోగ్యంగా ఉందని , ఎలాంటి ఆదుర్దాపడాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆయన చిత్తలూరు పిహెచ్‌సిని సందర్శించారు. పిహెచ్‌సిలోని రికార్డులను పరిశీలించారు. ఆరోగ్యకార్యకర్తలకు సంబంధించిన వ్యాక్సినేషన్ రికార్డులను పరిశీలించారు. డిపిటి వేయడం వలన చిన్నారికి జ్వరం వచ్చిందని , పేరాసెట్‌మాల్ వాడడం వలన జ్వరం తగ్గి ఆరోగ్యంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సునీల్, , చేజర్ల పిహెచ్‌సివైద్యాధికారి డాక్టర్ ఎం.ప్రమీలారాజకుమారి , చిత్తలూరు డాక్టర్లు డాక్టర్ ఇ.నవీన్, డాక్టర్ ఎన్.జ్యోతి, ఆరోగ్య సిబ్బంది షంషుద్దీన్, హెచ్‌విలు సు ప్రజ, సత్యవతి, ఆరోగ్యకార్యకర్తలు గొలగమూడి అరుణ, ఫార్మాసిస్ట్ మధు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం



**వలేటివారిపాలెం ఏప్రిల్ 17, ప్రభాతవార్త** క్షేత్రస్థాయి సమస్యలను సకాలంలో పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అంకభూపాలపురం రామచంద్రాపురంలలోని పలువురు గ్రామస్తులు కందుకూరు ఎమ్మెల్యే ఎం.మహీధర్‌రెడ్డి ఎదుట వాపాయారు. దీంతో సచివాలయ వ్యవస్థ ఆశయం ఆశించిన పలితాలు సాదించడంలేదన్న అభిప్రాయం వ్యక్తంచేశారు. సోమవారం మండలంలోని పై తెలిపిన గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ఉదయం 7.30గం॥ నుంచి మధ్యాహ్నం 2గం॥ వరకు రాజకీయాలకతీతంగా ఇంటింటికి తిరిగారు. ప్రభుత్వ సంక్షేమపథకాల పనితీరు మరియు సమస్యలపై ఆయన క్షేత్రస్థాయిలో ప్రజలతో ముఖాముఖి చర్చించారు.కొందరి సిబ్బంది పనితీరుపై ఆయన అసహనం వ్యక్తంచేశారు. మందలించారు.గడపగడపకు తిరిగిన అనంతరం ప్రజలు లేవనెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులుకు సూచించారు. రామచంద్రాపురంంలో సైడు కాలువలు తీయించాలని,విద్యుత్‌స్థంబాలు వేయించాలని కోరారు.సచివాలయ విద్యుత్ ఉద్యోగిపై పలు ఆరోపణలు చేశారు.సిబ్బందిని మందలించారు.ఈ తగిన చర్యలు నిమిత్తం విద్యుత్ ఏఈ మధుబాబుకు సూచించారు. సిరిగిరి జయమ్మతో పాటు ఎస్టీలు తమకు పక్కాఇళ్లు మంజూరు చేయించాలని కోరారు.రైతు భరోసా, సున్నా వడ్డీ తదితర లబ్ది పూర్తిస్థాయిలో చేకూరలేదని పలువురు ఆరోపించారు. అంకభూ పాలపురంలో పెగడా మాల్యాద్రి అనే వ్యక్తి తన ఇంటి ముందు పంచాయతీ సర్పంచ్ సైడు కాలువ తీయించి, కాలువపై కనీసం కల్వర్టు కూడా ఏర్పాటు చేయలేదని ఆరోపించారు.దీంతో ఇంట్లోకి రాకపోకలుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు.ఈ విషయమై సర్పంచ్ భర్తని అడిగితే ఎమ్మెల్యేని అడగండని చెప్తున్నట్లు సర్పంచ్ భర్త ఎదుటే ఆరోపించారు. ఈ విషయమై ఎమ్మెలే య అసహనానికి గురైనారు.పన్నులు ఎవరికి చెల్లిస్తున్నారు అని పంచాయతీ నిర్వహకులును ప్రశ్నించారు.పంచాయతీ పరిధిలో చేయాల్సిన పనులు సకాలంలో చేయకపోవడాన్ని ఆక్షేపించారు. పైగా సమస్యను ఎదుటివాళ్లపై మోపడాని న ఆయన తప్పుంట్టారు.అనంతయ్య ఇంటివద్ద విద్యుత్ స్థంబాలు లేని ఇబ్బందులును బాధితులు ఎమ్మెల్యేకి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మౌనిక, జెడ్పీటీసీ ఇంటూరి భారతి, ఎంపీడీవో రఫీక్ అహ్మద్, తహసిల్దార్ సుందరమ్మ, హౌసింగు ఏఈ శ్రీనివాసులు, విద్యుత్ ఏఈ మధుబాబు,పీఆర్ ఏఈ గోపిచంద్‌రెడ్డి,ఎస్సై బి.బి.మహేంద్ర, ఏపీఎం శ్రీకాంత్,పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, హరిబాబు,వైసీపీ సీనియర్ నేతలు అనుమోలు లక్ష్మినరసింహం,ఇంటూరి హరిబాబు,పరిటాలవీరాస్వామి,అనుమోలు వెంకటేశ్వర్లు,సంజీ వరెడ్డి, కట్టా హనుమంతరావు,గుత్తాగోపి,యాళ్ల శివకుమార్‌రెడ్డి,నాగిరెడ్డి వేణుగోపాలరెడ్డి,బాపతుమాలకొం డారెడ్డి, గుత్తా ఆంజనేయులు,కుంబాల క్రాంతి కుమార్,ఎల్లయిసీ మాల్యాద్రి,మర్రి అంజయ్య, పెగడా సుధాకర్, సర్పంచ్‌లు దేగా బుజ్జి,వింజం వెంకటేశ్వర్లు,తిరపతరెడ్డి,చౌడబోయిన యానాది, వద్లమూడి శ్రీనివాసు లు, నలదలపూరు ఉన్నం వెంకటేశ్వర్లు,మద్దాళి రామారావు, కల్లూరి నరసింహారావు పోకూరు నుంచి జగదీష్ బాబు, డీలరు లింగాబత్తిన మాలా ్యద్రి,సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు తదితరు లుపాల్గొన్నారు.

## గిరిజన గురుకుల పాఠశాలకు సిసి కెమెరాలు బహుకరణ



**కొడవలూరు ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** కొడవలూరు మండలంలోని గురుకుల సంక్షేమ బాలురు పఠశాలను కోవూరు ఎమ్మెలే ప్రసన్న కుమార్‌రెడ్డి సోమవారం నాడు-నేడు కార్యక్రమంలో మొదటి విడతలో శ్యాక్షన్ అయని మౌళిక వసతుల సదుపాయాలు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా 23,99,880 రూపాయల విలువ కలిగిన శిలాపలకాని ప్రారంభించారు. అనంతరం పాఠశాలలోని వంటగదులను, తరగతి గదులను, విద్యార్థుల వసతి గదులను కూడా పరిశీలించారు. అంతేకాక ప్రధానోపాధ్యాయులు దేవసహాయం ,ఉపాధ్యాయులు పాఠశాల శ్రేయస్సు కోరకు సిసి కెమరాలు కావాలని విన్నవించుకున్నారు. దానికి ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి వెంటనే స్పందించి తన తండ్రిగారు పేరుతో నడుపుతున్న "నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చార్టిబుల్ మెమోరియల్ ట్రస్ట్ " తరఫన 40 వేల రూపాయలుతో 2 సిసి కెమరాలు అదే సమయంలో పాఠశాలకు ఏర్పాటు చేయడమేకాక తన చేతుల మీదగా ప్రారంభిచడం జరిగింది. ఈ కార్యక్రమంతో డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, ఎంఇవో వసంతకుమారి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## భూ రీసర్వే పనులను పరిశీలించిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్



**అనంతసాగరం,ఏప్రిల్17ప్రభాతవార్త:** మండలంలోని బెడుసుపల్లిలో భూ రీసర్వే పనులను సోమవారం ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ఎ.మహేష్ పరిశీలించారు. ఈసందర్భంగా ల్యాండ్ రికార్డులను పరిశీలించి రైతులు చూపిన హద్దులకు స్టోన్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. మండలంలోని భూ రీసర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రోజుకు 80రాళ్ళను ఏర్పాటు చేసేలా పనులు వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ సర్వేయర్ శ్రీనివాసమూర్తి, డిప్యూటీ తహసిల్దార్ ప్రదీప్, గ్రామ సర్వేయర్ ప్రొడి పాల్గొన్నారు.